

# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం | 20 | నవంబర్ | 2023 | పేజీలు: 10


ప్రజాస్వామ్యంలో ...

# ఓటు ప్రధానమైనది

- ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి, ఊర్లలో చర్చించి ఓటు వేయాలి
- 1400 కోట్లతో నల్గొండను అభివృద్ధి చేశాము
- కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలు కరెంటు చాలు అంటున్నారు
- నల్గొండ జిల్లా ప్రజలు చైతన్యవంతమైన వారు, ఆలోచించి ఓటు వేసి ప్రభుత్వాన్ని నిర్ణయించాలి
- కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామంటున్నారు
- మళ్లీ వీఆర్వోల పెత్తనం మనకు వద్దు
- భూపాల్ రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలి
- నల్గొండ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్




జనసాంద్రమైన నకిరేకల్ ప్రజాఆశీర్వాద సభ

7లో

- ఇందిరమ్మ రాజ్యం కాదు,దిక్కుమాలిన రాజ్యం
- నకిరేకల్ సభాలో సిఎం కేసిఆర్



**నల్గొండ నవంబర్ 20 (మనం ప్రతినిధి):** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు ప్రధానమైనదని, ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే వారి తల రాతలు భవిష్యత్తు మారుతాయి అని ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నల్లగొం డ జిల్లా కేంద్రంలో నిర్ణయించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడుతూ ఓటు అనేది **మిగతా 2లో...**

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్

- మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సిఎం కేసిఆర్‌తోనే సాధ్యం
- ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా దళిత బంధు తెచ్చిన ఘనత గులాబి పార్టీది



**సూర్యాపేట నవంబర్ 20 మనం ప్రతినిధిః** ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు పథకాన్ని సిఎం కేసిఆర్ తీసుకుని వచ్చారని టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపిలు మాదిగలను ఓటు బ్యాంకుగానే చూశాయని, రాజకీయాల కోసమే వాడుకొంటు అభివృద్ధిని, ఆర్థిక స్థితిగతులను మార్చేటువంటి చర్యలు తీసుకోవడంలేదని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయంలో సిఎం కేసిఆర్ **మిగతా 2లో...**

## దళితులను మోసం చేసిన సీఎం కేసీఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు సముచితస్థానం కల్పిస్తాం
- హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ భవనం నిర్మిస్తా
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి

4లో

## కరెంటు కావాలా... కాంగ్రెస్ పార్టీ కావాలా...

- 55 ఏళ్లు ప్రజలు అధికారమిస్తే ఏం ఒరగబెట్టారు...
- మళ్లీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే...
- 30 తర్వాత ఒక్కొక్కరిని తొక్కుకుంటా పోదాం...
- ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు...
- భువనగిరి ఎమ్మెల్యేగా శేఖర్ రెడ్డిని గెలిపించాలి...
- వలిగొండలో నిర్వహించిన రోడ్ షోలో వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



**వలిగొండ, నవంబర్ 20 (మనం న్యూస్):** కరెంటు కావాలా కాంగ్రెస్ పార్టీ కావాలా, 55 ఏళ్లు కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే ఏం ఒరగ పెట్టారని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గతంలో 11 సార్లు అవకాశం ఇచ్చారని మరి 55 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. గతంలో ఎలాంటి అభివృద్ధి చేయని కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఇప్పుడు ఒక్క అవకాశం ఇవ్వండి అని ప్రజల వద్దకు వస్తున్నారని, ఇన్నేళ్లు అధికారం ఇస్తే ఏమి చేయని వారు ఇప్పుడేం చేస్తారని ఆయన కాంగ్రెస్ పార్టీపై విరుచుకువడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందని, గతంలో కరెంటు కష్టాలు ఎన్నో ఉండేవని ఇప్పుడు 24 గంటల విద్యుత్ను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాని దేనని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు రాదు, గ్రామాల్లోకి మంచినీళ్లు రావు, రైతుబంధు రాదు మరి కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా ప్రజలకు సేవ చేసే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా అని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు 24 గంటల కరెంటు రైతులకు ఇవ్వడం లేదని **మిగతా 2లో...**

## తనపై హత్యయత్నం చేయించింది మంత్రి జగదీష్‌రెడ్డినేః వట్టె




**సూర్యాపేట నవంబర్ 20 మనం ప్రతినిధిః** ఆదివారం రాత్రి పార్టీ ప్రచారంలో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో తనతోపాటు, అనుచరులపై గొడ్డలి, కత్తులతో దాడికి యత్నించిన దుం డగులు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అనుచరులేనని **మిగతా 2లో...**

## మిర్యాలగూడలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం..!

- కౌన్సిలర్‌గా పనికి రానోడు.. ఎమ్మెల్యేగా ఎం చేస్తడు..!
- బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలి..!
- సిపిఎంకు అన్ని వర్గాల ప్రజల మద్దతు..!
- సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

7లో

## రేవంత్,వెంకట్ రెడ్డిలు కరెంటు వైర్లను పట్టుకొని చూడండి

- ఆలేరులో బీఆర్ఎస్ గెలుపు పక్కా: కేటీఆర్
- భాస్కరరావును గెలిపిస్తే మిర్యాలగూడను జిల్లా చేస్తం..!

3,9లో

c m y k

## కరెంటు కావాలా... కాంగ్రెస్ పార్టీ కావాలా...

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతున్నారు. వారు చూస్తామంటే ఒక బస్సును ఏర్పాటు చేస్తాం 24 గంటల కరెంటు ఉంటుందో లేదో వచ్చి చూసుకోండని కేటీఆర్ సవాల్ విసిరారు. అదేవిధంగా రాహుల్ గాంధీకి క్లబ్బులు పబ్బుల గురించి తప్ప వ్యవసాయం గురించి ఏం తెలుస్తుంది అని ఆయన విమర్శాస్త్రాలు గుప్పించారు. రైతుల పట్ల చిత్తశుద్ధి లేని సిగ్గులేని కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే భస్మాసురుని అస్తమేనని ఆయన అన్నారు. అంతేగాక గతంలో కాంగ్రెస్ 200 పెన్షన్ ఇచ్చేదని మరి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ పది రెట్లు పెంచిందని మరి పది రెట్లు పెంచిన ప్రభుత్వం కావాలా 200 ఇచ్చిన ప్రభుత్వం కావాలా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్

(మొదటి పేజి తరువాయి)

ఎస్సీ వర్గీకరణను సమర్థించారని, దళిత వర్గాల అభివృద్ధికి రూ. లక్షలు వెచ్చిస్తున్నారని, జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా పెనుమార్పులను తీసుకురావడం ఖాయమ న్నారు. బిఆర్ఎస్ పార్టీకి దళితులంతా అండగా నిలుస్తారని, కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డిని లక్ష మేజార్టీతో గెలిపించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చింతబాబు, పల్లేటి లక్ష్మణ్, సాయి, నాగరాజు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

**జై జగదీష్ అన్న అంటు గులాబి పెయింట్‌తో అభిమాని**

సూర్యాపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం మండల పరిధిలోని కేసారం, కాసారబాద, తాళ్లఖమ్మంపహాడ్, రూప్లతండా, జాటోత్‌తండా, రామ్లతండా, ఇమాంపే ట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ పాలనలో మూడు కొట్లాటలు, ఆరు కేసులతో నాయకులు పోలీస్ స్టేషన్ పైరవీలు తప్పా అభివృద్ధిపై సోయే ఉండేదికాదన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో ఒకరికో, ఇద్దరికో పెన్షన్లు వస్తే, రానివారు తీసుకుంటున్న వారిక చావుకోసం ఎదురు చూసే దౌర్భాగ్యపు పరిస్థితులు ఉండేవన్నారు. 2014 తర్వాత ఒక్కో గ్రామంలో సుమారుగా 500 మందికి తగ్గకుండా పెన్షన్లు గ్రామాలలో వస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రి ప్రచారంలో కేసారం గ్రామంలో జరిగిన రోడ్‌షోలో బిఆర్ఎస్ అభిమాని ఒంటి నిండా గులాబి రంగు పూసుకుని జై తెలంగాణ అంటు నినాదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలించింది

## తనపై హత్యయత్నం చేయించింది మంత్రి జగదీష్‌రెడ్డినేః వట్టె

(మొదటి పేజి తరువాయి)

బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతు మిడీయాతో దాడికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బహుజనులను రాజ్యాధికారాన్ని దక్కుతుందనే భయంతోనే తనను అంతమొందించాలని మంత్రి చూశాడని పేర్కొన్నారు. తనపై విచక్షణరహితంగా దాడికి పాల్పడిన వ్యక్తులు జగదీష్‌రెడ్డికి బంధువులేనని, ఇదంతా పక్కా ప్రణాళికతోనే దాడికి దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను అధుపులోకి తీసుకున్న పోలీసులు నిక్షపక్షపాతంగా ధర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాయాల పాలై చికిత్సపొందుతున్న వట్టె జానయ్యను పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరామర్శించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనది

(మొదటి పేజి తరువాయి)

రాబోయే ఐదు సంవత్సరాలలో మీ అందరి భవిష్యత్తును నల్లగొండ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. గ్రామాలలో చర్చ పెట్టాలని నల్లగొండ అభ్యర్థుల పార్టీలపై వారి గుణగణాలపై చర్చించాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ మీ కళ్ళముందే పుట్టిన పార్టీ అని, తెలంగాణ ప్రజా ల హక్కుల కోసం 15 సంవత్సరాలు ఉద్యమం,10 సంవత్సరాల పరిపాలన అందించిన పార్టీ అన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మంచినీరు,సాగునీరు, కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. నల్లగొండ బిడ్డలు హైదరాబాదుకు ఆటోలు నడుపుకుంటూ బ్రతికారన్నారు. గత ఎన్నికల్లో నల్లగొండలో దత్తత తీసుకుంటానని చెప్పానని, ఇక ముందు కూడా నల్లగొండ దత్తత విషయం నా అధీనంలోనే ఉంటుందన్నారు.

రెండు సంవత్సరాలు కరోనా సమయమే సరిపోయిందన్నారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పట్టుదలతో నన్ను, పురపాలక శాఖ మంత్రిని కేటీఆర్‌ను పట్టుకువచ్చి 1400 కోట్లతో నల్లగొండ అభివృద్ధికి కృషి చేశాడన్నారు. నల్లగొండ అభివృద్ధి జరిగిందని ఉమ్మడి జిల్లాలో మూడు మెడికల్ కాలేజీలు సాధించుకున్నామన్నారు. హైటి హబ్ రావడం వల్ల యువతకు 1500 మందికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉందన్నారు. నాటి నల్లగొండ నేటి నల్లగొండ ఎలా ఉందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం నల్గొండ అభివృద్ధి చెంది గుర్తుపట్టనంతగా మారిందన్నారు. అందమైన రోడ్లు అందమైన కూడళ్ళు భూపాల్ రెడ్డి పట్టుదలతో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. నల్లగొండ నియోజక వర్గం రెండు దశాబ్దాలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఏం చేశారో ఆలోచించాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 200 ఉన్న పెన్షన్ నేడు 2000 ఇస్తున్నామని ఎన్నికల తర్వాత 5000 ఇస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లముల పూర్తయిందని ఉదయ సముద్రం కింద పంటలు పండుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటుఇస్తారని అంటున్నారని అన్నారు. 24 గంటలు విద్యుత్ వద్దని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు కరెంటు ఇవ్వడం కాంగ్రెస్ వాళ్లకు ఇష్టం లేదని అన్నారు. ధరణి వెటబ్సైట్‌ను తీసివేస్తామని కాంగ్రెస్ నాయకులను విడ్డూరంగా ఉందన్నార. ధరణిని తీసేస్తే లంచగొండితనం తిరిగిపోతుందని వీఆర్వోల వ్యవస్థ మల్లి రావాల్సి వస్తుందని అన్నారు. ధరణి తీసేస్తామని అంటున్నారని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి భూపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారములోకొస్తే వీఆర్వోలు రాజ్యం నడుపు తారని మళ్లీ దోపిడీ కొనసాగుతుందన్నారు. నల్లగొండ నియోజక ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి కంచర్ల భూపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ అభివృద్ధికి కేసీఆర్ సీఎం కేసీఆర్ ఎనలేని సహకారం అందించారని అన్నారు. నాలుగు మార్లు నల్గొండ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే గెలిచి నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు . ప్రస్తుతం తాము నల్గొండ అభివృద్ధికి కృషి చేస్తున్న కోమటిరెడ్డి ఏమి చేయలేదని విమర్శలు చేస్తూ తిరుగుతున్నాడని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్రావు, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు చాడా కిషన్ రెడ్డి,ఎండీ నిరంజన్ వలి,పాల్వాయి స్రవంతి పాల్గొన్నారు.

## మళ్లీ కేసిఆర్ రావాలి.. మునుగోడు మరింత అభివృద్ధి చెందాలి



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 20, మనం న్యూస్** : మళ్లి కేసిఆర్ రావాలి.. మునుగోడు మరింత అభివృద్ధి చెందాలని మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ, కొడలు స్రవంతి, కూతురు రమ్యలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పెంచే విధంగా కేసిఆర్ ప్రభుత్వం విపల్లవాత్మకమైన సంక్షేమ పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టారని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుపేద మహిళలకు గౌరవ భృతి కింద రూ.3వేల రూపాయాలు అందజేస్తారన్నారు. మహిళలకు 400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందన్నారు. ఆసరా పించన్లు ఐదువేల రూపాయాలు అవుతుందన్నారు. కళ్యాణలక్ష్మి లాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి దేశంలోనే ఏకైకై ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన సంవత్సర కాలంలోనే మునుగోడు నియోజక వర్గాన్ని మరెంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, డ్రైనేజిలు, వేయించారన్నారు.కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిత్యం ప్రజల మద్య వుంటు ప్రజల సమస్యలను తెలుసుకుంటు సమస్యలను పరిష్కరించే విధంగా వుంటారన్నారు. ఈ నెల 30 నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి వీరమల్ల బానుమతి, పిఏసిఎస్ జక్కిడి జంగారెడ్డిలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాల అధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ

**సూర్యాపేట టౌన్ నవంబర్ 20 మనం న్యూస్ః** రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దళితులకు అన్యాయం చేసిందని ఆ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు అనుములపురి రవిబాబు ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... పార్టీని నమ్ముకుని 40 ఏండ్లుగా యువజన, ఎస్సీ సెల్, రాష్ట్ర కార్యవర్గంలో సభ్యుడిగా పని చేశానని అన్నారు. కాంగ్రెస్‌లో అగ్రకులాలకు చెందిన నాయకుల అధిపత్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని విమర్శించి, ఇతర పార్టీలలో చేరి పోటిచేసిన రాజగోపాల్ రెడ్డికి రాత్రికి రాత్రే హస్తం పార్టీలోకి తీసుకుని, మరునాడే ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించడం ఏమిటా అని ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి నాతో పాటు దళిత బిడ్డలైన ప్రితం, గుడిపాటి నర్సయ్యలు పోడ్డామని, కానీ తమ సీనియార్టీని పరిగణలోకి తీసుకోకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంతమంది దొరల ఆధిపత్యాలతో తమకు టికెట్‌ను ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని మందుల సామేల్‌కు టికెట్ ఇవ్వడం జరిగిందని దీనికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఉత్తమ్‌కూమార్‌రెడ్డిలే కారణమని విమర్శహస్త్రం గుప్పించారు.



ఏనాడు ఎస్సీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను ఒక టర్మ్ తప్ప మరోసారి టికెట్‌లను కేటాయించకుండా గత 50 ఏండ్లుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీనియర్ దళితనాయకులను అణగదొక్కుతున్న పరిస్థితే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా రాహుల్ గాంధీ, ఇందిరగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియగాంధీ, కుటుంబ త్యాగాలకు ఆకర్షితులమై 40 ఏండ్లుగా పార్టీని వీడకుండా పని చేశానని అన్నారు. ఇటివల టిడిపి నుండి వచ్చిన రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టి దళిత నాయకులను రాష్ట్ర స్థాయిలో అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నారు. రేవంత్ టిపిసిసి పదవిని, తెలంగాణ పటేల్ కమిటీగా మార్చారన్నారు. త్వరలో తన భవిష్యత్ కార్యాచరణను మిడీయా ముఖంగా ప్రకటిస్తానని చెప్పారు. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత సోదరులకు న్యాయం చేసే విధంగా పార్టీ పగ్గాలను అందించాలని డిమాండ్ చేశారు.

## పోలింగ్ బూత్ కేంద్రాలు, చెక్ పోస్టులను పరిశీలించిన అబ్జర్వర్



**తిరుమలగిరి, నవంబర్20(మనం న్యూస్)ః** మండల కేంద్రంలోని ఈదులపర్రెతండ సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టును, మున్సిపాలిటి కేంద్రంలోని పలు పోలింగ్ బూతును జనరల్ అబ్జర్వర్ బాలకిషన్ సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ రమణారెడ్డి, డిప్యూటి తహసిల్దార్ జాన్ మహహ్మద్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సురేష్, తానిషా, వీరన్న ఉన్నారు.

# రేవంత్,వెంకట్ రెడ్డిలు కరెంటు వైర్లనుపట్టుకొని చూడండి





**యాదగిరిగుట్ట, నవంబర్ 20 (మనం న్యూస్)** దమ్ము ధైర్యం ఉన్న కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ అధికారంలోకొస్తే అంధకారం మిగులుతుందని ప్రజలు అభివృద్ధివైపా అంధకారం వైపా తేల్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు ఎలా ఉంది కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కరెంటు ఎలా ఉందో ప్రజలకు తెలుసునని ఈమధ్య రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి కరెంటు గురించి మాట్లాడుతున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడికైనా సరే అవసరమనుకుంటే ఆలేరు మిర్యాల గూడలో అయనా సరే వచ్చి కరెంటు తీగలను ముట్టుకోండి రాష్ట్రానికి పట్టిన పీడ వదులుతుంది అని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ యాదాద్రి పునర్నిర్మాణం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఓవైసీ కూడా అనుకూలంగా స్పందించారని యాదాద్రి దేవస్థానం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని దేశ ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఎద్దు వ్యవసాయం లేని వాళ్లకు వ్యవసాయం గురించి ఏమి తెలుసునని అన్నారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణని. ప్రజలు ఆలోచించకపోతే ఆగమైతారని గోసపడతారని అన్నారు. 55 సంవత్సరాలు ఇతర పార్టీలకు అధికారం ఇస్తే చేయలేని పనులను 9 సంవత్సరాల లో బీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని అన్నారు. దరిద్రానికి నేస్తం హస్తమని అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కరోనాతో తెలంగాణ రాష్ట్రానికి లక్ష కోట్ల నష్టం వచ్చిందని సంక్షేమ పథకాలను సరి అయిన టైం కు అందించలేకపోయా మని అన్నారు. ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ ధరణిని రద్దు చేస్తున్నామని అంటున్నారని ధరణి రద్దయితే రైతుబంధు రైతులకు ఎలా వస్తుందని అన్నారు. ధరణిని ఎత్తివేస్తే మళ్లీ పట్వారి వ్యవస్థ వస్తుందని అది అవసరమా ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. గొంగిడి సునీతను సునీతక్క అనే సంబోధించిన కేటీఆర్.. రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీతక్క గెలుపు ఖాయమని అన్నారు. గొంగిడి సునీతను నేను సునీతక్క అని ఆప్యాయంగా పిలుస్తానని కేటీఆర్ అన్నారు. యాదగిరి కొండ పైకి ఆటోలను పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటో కార్మికుల లైసెన్సు ఫీజులను రద్దు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. రోడ్డు విస్తరణలో ప్రజలకు ఇబ్బందులు కలిగినది సునీతక్క చెప్పడం జరిగిందని అభివృద్ధిలో కొంత నష్టపోవాల్సి వస్తుందని నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. సునీతక్క రెండు మండలాలు కావాలని అడుగుతున్నారని రఘునాథ పుర%శీ%, మాదాపూర్ లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దాతర్ పల్లిలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామని అన్నారు. టూరిజం పార్కుగా త్వరలోనే అభివృద్ధి చేస్తామని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం తో పాటు 15 లక్షల బీమాను కల్పిస్తామని, గ్యాస్ 400కే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ రోడ్డు షోకు 25 నుండి 30 వేల మంది ప్రజలు హాజరైనట్లు అంచనా. యాదగిరిగుట్టలో ఎటు చూసినా గులాబీ మయంగా కనపడింది. దీంతో గులాబీ శ్రేణుల్లో మరింత రెట్టింపిన ఉత్సాహం కనబడింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, కర్నె ప్రభాకర్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరి శంకర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, జెడ్పిటిసి తోటకూరి అనురాధ, గడ్డమీది రవీందర్ గౌడ్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే కాంగ్రెస్ బిఎస్పీల అసత్య ప్రచారం: బిఆర్ఎస్ వర్గాలు



దాడికి పాల్పడిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకుంటున్న దృశ్యం

**సూర్యాపేట నవంబర్ 20 మనం ప్రతినిధి:** ఆదివారం ఆత్మకూర్ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో బిఎస్పీ అభ్యర్థిపై జరిగిన దాడికి బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని, కావాలనే మంత్రి గెలుపును అడ్డుకునేందుకే కుటిల రాజకీయాలకు బిఎస్పీ, కాంగ్రెస్‌లు తెరలే పాయని బిఆర్ఎస్ పార్టీ వర్గాలు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌పై దాడికి యత్నించిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని దీనికి సంబంధించిన ఆధారాలు తమవద్ద ఉన్నా యని అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాల తో మంత్రిని బదనం చేస్తే ప్రజలే రాబోయే రోజుల్లో తగిని బుద్ధి చెబుతారని తెలిపారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిజనిజాలను రాబట్టి నిందితులను చట్టప్రకారంగా శిక్షించాలని పేర్కొన్నారు.

## గతంలో పాలించిన పాలకులు అభివృద్ధిన పక్కనపెట్టారు



**సూర్యాపేట టౌన్ నవంబ ర్ 20 మనం న్యూస్:** గతంలో పాలించిన నాయకులు అభివృద్ధిని పక్కన పెట్టారని, వార్డులలో ఘర్షణలకే ప్రాధాన్యమిచ్చారని, మౌళిక వసతులను మర్చిపోయారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత ఆరోపించారు. సోమవారం పట్టణంలోని 22, 36వార్డులలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సద్దల చెరువును మిని ట్యాంక్ బండ్‌గా మార్చి, పుల్లారెడ్డి చెరువు ట్యాంక్‌బండ్‌గా మారడంతో రాజీవ్ నగర్‌కు మంచి రోజులు వచ్చాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం సిసి రోడ్లు, డ్రైన్, పార్కుల వంటి మౌళిక వసతులు కల్పనతో పట్టణంలోని వార్డులన్ని ఆహ్లాదంగా ఉన్నాయని పేర్కొన్నారు. మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడో ట్యాంక్‌బండ్‌గా నల్లచెరువును తీర్చిదిద్దుతారన్నారు. ప్రజాసేవకే అంకితం చేసిన మంత్రిని మరోసారి గెలిపించాలని కోరారు.

## వ్యక్తిగత కారణాల వల్లే దాడి



**సూర్యాపేట నవంబర్ 20 మనం ప్రతనిధి:** ఆదివారం ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో బిఎస్పీ ప్రచారంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్, అనుచరులపై జరిగిన దాడి ఆ గ్రామానికి చెందిన తిరుమల రెడ్డి వ్యక్తిగత కారణాలతోటి దాడి చేశాడని, ఆ దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధంలేదని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ పార్టీ పాల్పడుతుందని, ఆ పార్టీ నాయకులకు మతి భ్రమించే ఇలాంటి తప్పుడు ప్రచాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో ఓటుతో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వర్రావు, పెద్దిరెడ్డిరాజా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బిజేపీలోకి చేరికలు

**మర్రిగూడ, (నవంబర్ 20),మనం న్యూస్:** మర్రిగూడ మండల కేంద్రం నుండి టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి 50 మంది యువత గ్యార గోపాల్, గ్యార యాదగిరి, పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో ఆమంచి హరీష్, గ్యార శంకర్, గ్యార మహేష్, తేజ, సాయి, అభిలాష్, సందీప్ ,శంకర్, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే గాదరి సతీమణి ఇంటింటి ప్రచారం



**తిరుమలగిరి నవంబర్ 20 మనం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ను గెలిపించాలని కోరుతు సోమవారం ఆయన సతీమణి గాదరి కమల స్థానిక 15వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ప్రతి గడపలో మహిళలకు బొట్టుపెడుతూ బిఆర్ఎస్ మ్యానిఫేస్టో వివరాలను వెల్లడించారు. ఆమె వెంట మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, కౌన్సిలర్‌లు ప్రియలత, సరిత, శ్రీలత, తదితరులు ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరిన పలువురు నాయకులు



**తిరుమలగిరి నవంబర్ 20 మనం న్యూస్:** మండలానికి చెందిన పలువురు నాయకులు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో సోమవారం హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకుని ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, హస్తం పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గండమల్ల వినోద్, జంపాల రాజేష్, వీరమల్లుయాదవ్, రంగసాయి, సోమశేఖర్, సతీష్, భూషణ్, రాంబాబు, శ్రీను, సంపత్, నరేష్, వీరేందర్, రఘు, సైదులు, గౌతమ్, మహేష్‌లతో పాటు వందమంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## ఎమ్మార్‌పిఎస్ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే



**తిరుమలగిరి నవంబర్ 20 మనం న్యూస్:** నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్‌పార్టీకి చెందిన మందుల సామేల్‌కే ఎమ్మార్‌పిఎస్ మద్దతు పలుకుతుందని ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్‌నాయకులు కందుకూరి సోమన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజి ఫంక్షన్‌హాలులో నియోజకవర్గ స్థాయి ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మాదిగ సామాజిక వర్గానికి చెందని మందుల సామేల్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం ఎంతో సంతోషమని, అలాంటి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని మందుల సామేల్ విజయం కోసం పూర్తిస్థాయిలో ఎమ్మార్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేస్తారని అన్నారు. నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు మందుల సామేల్‌కు ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి బాలయ్య, విహెచ్‌ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీ, నాయకులు సైదులు, సునీల్, శ్రీను, గంగరాజు, పరుషరాములు, రాంబాబు, ప్రశాంత్ శ్రీరాములు, చిరంజీవి, చంద్రయ్య, రాములు, మహేష్,రవి, సోమయ్య, గణేష్, అంబేద్కర్, సుదీర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## జాన్‌పహడ్ దర్గాలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రార్థనలు



**పాలకీడు,నవంబర్20,మనంన్యూస్:** మండల పరిధిలోని జాన్‌పహడ్ దర్గాలో సోమవారం మాజీ మంత్రి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య, స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో పొన్నాల లక్ష్మయ్యకు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనస్వాగతం పలికి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని , ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి భాధ్యతలు చేపట్టాలని జాన్‌పహడ్ సైదన్న కోరుకుని మొక్కులు చెల్లించుకున్నానన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హయంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలోనే హుజూర్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఈ సారి కూడా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కాసోజు శంకరమ్మ, డా. రమణనాయక్, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిశోర్‌కుమార్‌తోనే సాధ్యం



**తుంగతుర్తి, నవంబర్20(మనం న్యూస్):** తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌తోనే సాధ్యమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమటీ మాజీ ఛైర్మన్ పులుసు యాదగిరిగౌడ్ అన్నారు. గడప గడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈసందర్భంగా ఓట్ల కోసం వచ్చే నాయకులకు కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ గ్రామాల అభివృద్ధికి భారీ నిధులు మంజూరు చేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధిలో తీర్చిదిద్దిన డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పోగుల రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ వంటల కృష్ణ, దొంగరి శ్రీనివాస్, జటంగి సత్యనారాయణ, మట్టిపల్లి వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పుల సైదులు, పోతరాజు, రేగటి శ్రీనివాస్, కడెం సైదులు, ఇరుగు సామేలు తదితరులు పాల్గొన్నారు.

## మహాచండీ యాగం చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



**జాజిరెడ్డి గూడెం, నవంబర్20(మనం న్యూస్) :** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి లోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో సోమవారం మహాచండీ యాగంను తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్-కమల దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా సుదర్శన, రుద్ర చండీ యాగం నిర్వమించారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్‌రావు, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన సీఎం కేసీఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు సముచితస్థానం కల్పిస్తాం
- హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ భవనం నిర్మిస్తా
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్20,మనంన్యూస్:** దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితులందరూ ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ దళిత ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చే స్తూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తామని, 3ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని, దళితులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తామని హామీలిచ్చి వాటిని గాలి ఒదిలి రాష్ట్ర మంత్రి వర్గంలో కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో దళితులందరూ కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీలోకి అధికారంలోకి రాగానే దళితులకు సముచితస్థానం కల్పిస్తామని, ఎమ్మెల్సీ, నామినేటేడ్ పదవులలో దళితులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫ్యాస్టోలో ఇచ్చిన 6గ్యారంటీ పథకాలు దళితులందరికి 100శాతం అందేలా చూస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ దళిత సోదరుల కోరిక మేరకు హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ భవనాన్ని నిర్మించి వారికి అందజేస్తానన్నారు. ప్రతి దళితుడికి 100గజాల ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. కుక్కల నాగరాజు అధ్యక్షతన జరిగిన దళిత ఆత్మీయ కార్యక్రమంలో రాపోలు నర్సయ్య, గల్లా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, కౌన్సిలర్ కస్తాల శ్రావన్‌కుమార్, ఇట్టిమల్ల బెంజిమెన్, పోతుల జ్ఞానయ్య, మేళ్ళచెర్వు ముక్కంటి, కోలపూడి యోహాన్, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

- 30న జరగనున్న ఎన్నికలలో కారు గుర్తు ఓటేసి గెలిపించాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**మేళ్ళచెర్వు,నవంబర్20,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రగట్టు తండా, వెంకటరామపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అందించడేమ లక్ష్యంగా తాను గెలిచిన నాలుగున్నర పాలనకాలంలో నియోజకవర్గాన్ని రూ. 4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో వస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామం, తండా వెళ్ళిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పార్టీలో చేరికలు....** నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన దొంగరి సంధ్యా, సత్యవతిలు వారి అనుచరులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రైవేట్ ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అభివృద్ధి చేస్తుంది



**పెన్‌పహాడ్, నవంబర్20(మనం న్యూస్):** గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి జాగాతో పాటు ఐదు లక్షలు ఇచ్చి ఆదుకుంటామని మాజీమంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ధర్మాపురం, మహమ్మదపురం, ధర్మపురం, రంగయ్యగూడెం, భక్తులపురం, మోర్చకుంట తండా, గుడెపు కుంట న్యూ బంజారాహిల్స్ చెట్ల ముకుందాపురం, చిదేళ్ల గాజుల మాల్కపురం గ్రామంలో కర్ణాటక ఎమ్మెల్యే ఎన్‌హెచ్ కోణారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ భుక్యా పద్మ, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి దామోదర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు బతికిన్నప్పుడు భరోసా కల్పించకుండా చనిపోతే ఆకుటుంబానికి భీమా ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. సోనిమ్మ తెలంగాణ ఇస్తే ఆ తెలంగాణను పదేండ్ల పాలనలో చీకటి మాయంగా సీఎం కేసీఆర్ చేశారన్నారన్నారు. మహిళలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటి పథకాలను తీసుకొచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తూచా తప్పకుండ అమలు చేయనున్నట్లు దామోదర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సంధ్యారాణి, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ తూముల భుజంగరావు, మండల అధ్యక్షుడు తూముల నరేష్‌రావు, మాజీ ఎంపీపీలు మండల జ్యోతి, భుక్యాపద్మరాయి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశాం



**తిరుమలగిరి, నవంబర్20(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేశామని అభివృద్ధి చూసి ఓటేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని జలాల్‌పురం, అనంతారం, నందాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం కక్షలు కారణ్యాలు, కొట్లాటలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ జైలు చుట్టూ తిరిగేవారని ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించిన తర్వాత ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఆరు [illegible] తీసుకొచ్చామని 95వేల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టులాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. టీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టలో పెట్టిన ప్రతి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఆనంతరం వివిధ పార్టీలకు చెందిన 50మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మరుగొమ్మల స్నేహలత, జడ్పీటీసీ దూపటి అంజలి, టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్. రఘునందన్‌రెడ్డి, కార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, సత్యం, శ్రీనివాస్, పున్నమ్మ, రంగమ్మ, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు గొల్ల కురుమల మద్దతు



**మర్రిగూడ,( నవంబర్ 20), మనం న్యూస్ :** మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ్ సంఘం జిల్లా నాయకులు బిఆర్ ఎస్ కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదట విడతగా 393552 గొర్రెల యూనిట్లు, రెండవ విడతగా 360000 యూనిట్లు మొత్తం ఎనిమిది లక్షల గొర్రెల యూనిట్లు ఇచ్చినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించిందన్నారు. మునుగోడులో ఫ్లోరైడ్ రహితం మార్చిన ఘనత కేసీఆర్ కె దక్కిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పశు సంవర్ధ శాఖ మంత్రిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ ను, రాజ్యసభకు బడుగు లింగయ్య యాదవ్ పంపిందన్నారు. తెలంగాణలో మళ్ళి గెలిచే పార్టీ బిఆర్ఎస్ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నామాపురం యాదవ్ సంఘం గ్రామ అధ్యక్షులు తోటకూరి శంకర్ యాదవ్, విక్రమ్ యాదవ్, అచ్చన బీరప్ప, చాపల మల్లయ్య, సంకబుడ్డి నరసింహ యాదవ్, కాశ నరేష్, బచ్చనగోని నర్సియాదవ్, జంగిలి జంగయ్య యాదవ్, రవి యాదవ్, నున్నగోపుల గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅడిశర్లపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్.ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల జోరు



**పెద్దఅడిశర్లపల్లి నవంబరు:20 (మనంన్యూస్)** పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామపం చాయతీ కొట్టాలగడ్డ తండా నుండి 10వార్డు మెంబర్ పెరిక నాగమణి సురేష్, ఆంబోతు బిచ్చు, రమేష్,పెరిక లింగయ్య ఇరిగి ఆనంద్ పీ.ఏ.పల్లి మండల ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,మరియు బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెలుగూరివల్లప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి బి.ఆర్.ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అజ్మాపురం గ్రామ సర్పంచ్ నగేష్ పీటీసీ,శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రామకృష్ణ,గ్రామశాఖ అధ్యక్షులు గోవర్ధన్,వస్కుల శ్రీను,వెంకన్న బి.ఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటికి లబ్ది:పైళ్ల వనిత రెడ్డి



**బీబీనగర్: నవంబర్20, (మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఇంటింటికి లబ్ధి చేకూరుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి వనిత అన్నారు. సోమవారం తన భర్తను మరోసారి ఆశీర్వాదించి అసెంబ్లీకి పంపాలని కోరుతూ చిన్నరావులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి, సర్పంచ్ బక్కన బాలమణి దేవదాసు, మాజీ సర్పంచ్ బెజ్జం శ్రీనివాస్, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, నాయకులు సోమారం చంద్రయ్య, సోమారం శంకర్, మద్దూరి జంగయ్య, శివుడు, కొమిరె శ్రీకాంత్, ప్రభు, కాసుల పాండు, రామాంజనేయులు గౌడ్, వడకాల శివ, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 20 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ గా విధులు నిర్వహించే ఎండి షర్ఫుద్దీన్ అనారోగ్య కారణం వలన మృతి చెందడం పట్ల గ్రామ ఉపసర్పంచ్ మారపాక అంజయ్య చింతిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. షర్ఫుద్దీన్ అకాల మృతి పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దయ్యాల రాజు, గాదె ఎల్లేష్, ఆంక్షావలి, నబి సాహెబ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో బీఎస్పీకి అంతర్గత నిశ్శబ్ద విప్లవం జరుగుతుంది:పిల్లుట్ల శ్రీనివాస్



**కోదాడ,నవంబర్ 20(మనం న్యూస్):** కోదాడ నియోజకవర్గంలో అంతర్గతంగా నిశ్శబ్ద విప్లవం జరుగుతుంది కోదాడలో బీఎస్పీ జెండా ఎగరవేస్తానని బిఎస్పి కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక బిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్యాపేట గట్టికల్లు గ్రామంలో సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పై అగ్రవర్ణాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భౌతిక దాడికి పాల్పడడం చాలా అమానుషం అని అన్నారు. గతంలో అదే జానయ్య పై 75 కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురిచేసిన సంగతి తెలిసిందే అని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ వారు గెలవలేమని బీఎస్పీ అభ్యర్థి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నేను దమ్మున్న బహుజన వాదిగా చెబుతున్న ఓటర్లు నాయకులు ప్రజలు ఎవరి మాటలు నమ్మొద్దు అని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ప్రచారాలకు ఎటువంటి డబ్బులు చెల్లించకుండా స్వచ్ఛందంగా వచ్చి ప్రచారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అన్ని కులాల మతాల వారి మద్దతు నాకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ చెడపంగు రవికుమార్,కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కాంపాటి శ్రావణ్ కుమార్,జనరల్ సెక్రటరీ ఎరసాని కృష్ణ,కోదాడ మండల అధ్యక్షులు మేరే యల్లయ్య,రాష్ట్ర సీనియర్ నాయకులు పగిడిమర్రి బాబురావు,నెమ్మాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో శివారాధన... వైభవంగా కార్తీక సోమవారం పూజలు...



**భువనగిరి, నవంబర్ 20 (మనం న్యూస్):** శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనది కార్తీక మాసం. తెలుగు మాసాలలో విశిష్టమైన కార్తీక మాసం కైలాస నిలయుడైన పరమశివునికి ప్రీతిపాత్రం. ఆధ్యాత్మికపరంగా ఆరోగ్యప్రదమైన ఈ మాసం ఉపవాసాలు, నోములు, వ్రతాలకు ఉత్తమమైనదిగా చెప్పవచ్చును. కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో మహా శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు అన్నపూజ అలంకరణ ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివ లింగాన్ని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరతో ఆలయం మారు మోగింది. తెల్లవారుజాము నుండే ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. అన్న పూజ అలంకరణలో దేవదేవుడు భక్తులకు దర్శనమిచ్చాడు. అన్నం, పూలు, పండ్లు దీపాలతో అలంకరించిన ఆ మహా శివలింగాన్ని దర్శించుకోవడం వేయి జన్మల పుణ్యఫలంగా భావించవచ్చు. అనంతరం స్వామివారికి ప్రసాదం నివేధించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో ప్రాచీన పురాతనమైన చరిత్ర గల పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం మొదటి రోజు నుండి చివరి రోజు వరకు సాయంత్రం 6 గంటలకు భక్తులు తీసుకువచ్చిన నూనెను దీపం కుందిలో పోసి ఓం.. నమశ్శివాయ, ఓం.. నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అని మేళ తాళాలు, డమరుక వాయిద్యంతో ఈశ్వరుని ధ్యానిస్తూ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది.

## సరంపేట మాజీ సర్పంచ్ రాజునాయక్ బీజేపీ చేరిక



**మర్రిగూడ, (నవంబర్ 20), మనం న్యూస్ :** మండలంలోని సరంపేట గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు రాజు నాయక్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఆయన తో పాటు పలువురు నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కుమారుడు వినీత్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్, చిట్యాల యాదగిరి రెడ్డి, రాజు గౌడ్, సరంపేట గ్రామ శాఖ అధ్యక్షులు నారగోని యాదగిరి,దామెర జీవన్ కుమార్, రావుల యశ్వంత్ గౌడ్,నక్కనగోని శేఖర్, కాటం నవీన్ గౌడ్,గుణగొని మధు తదితరులు ఉన్నారు.

## కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



**మర్రిగూడ, (నవంబర్ 20)మనం న్యూస్:** మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించారు మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి మర్రిగూడెం మండలం తిరంగండ్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు మహిళలు గ్రామస్తులు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం మీరు ఇచ్చిన పదవిని తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప మనిషి రాజగోపాల్ రెడ్డి అని తన రాజీనామాతో ప్రభుత్వ యంత్రాంగం 119 మంది ఎమ్మెల్యేలు వచ్చి మీ కాళ్ళ దగ్గర మోకరిల్లారని గుర్తు చేశారు. తన సొంత డబ్బుతో పేద ప్రజలకు సహాయం చేసే అంత గొప్పగా ఉన్న మనిషిని వదులుకోవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపైన ఓటేసి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటా దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి



**మునుగోడు నవంబర్ 20 (మనం న్యూస్).** మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన బొల్లగిరి నరసింహ పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యాడు. అతని భార్య అనారోగ్యంతో ఉన్నారు. విషయం తెలుసుకున్న దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుసిపాక వెంకటయ్య (స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి) ఆదివారం రోజున కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభంపాటి సత్యనారాయణ, పూదరి పురుషోత్తం, రాజు, గాలెంక లింగస్వామి, పేరుమండ్ల రాంబాబు, పల్లేటి గోవర్ధన్, బుషిపాక ప్రవీణ్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీ గడపగడపకు ప్రచారం



**చిట్యాల, నవంబర్ 20(మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీ గడపగడపకు ప్రచారంలో భాగంగా సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వేంకులు ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తు ఓటు వేయాలని కష్టజీవుల కోసం నిరంతరం పోరాటం చేసే సత్తువ, సత్తా ఉన్న పార్టీ సిపిఎం అని వివరిస్తూ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప-నరసింహ, పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, ఆరూరి శంబయ్య, నెలికంటి నరసింహ, కూరాకుల బాలు,గోలి సాయికిరణ్, ఆరూరి పవన్, ఆది ప్రకాష్, పార్టీ సీనియర్ సభ్యుడు ఆడెపు రమేష్,గడ్డం నర్సిరెడ్డి,ఆరూరి నరసింహ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గడ్డం బాల్ రెడ్డి



**బీబీనగర్: నవంబర్20, (మనం న్యూస్) :** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాజకీయ నాయకుడు, గ్రామ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సోమవారం పిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఈసారపు అచ్చయ్య గౌడ్, కాటెపల్లి గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డిలు చేరారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓ సీనియర్ నేతగా తనకున్న అనుభవంతో నియోజకవర్గంలో కుంభం గెలుపుకై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మనసును చంపుకొని ఆ పార్టీలో ఇంకా గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు ఉండటం సిగ్గుచేటన్నారు. భువనగిరి ప్రస్తుత ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడమే పైళ్ల ఓటమికి నాంది అని అన్నారు.

## సీఎం కెసిఆర్‌తోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష



**త్రిపురారం నవంబర్ 20 మనం న్యూస్:** మండలంలోని కామారెడ్డి గూడెం, లక్ష్మీపురం గ్రామంలో గడప గడపకి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవానిలి గడప గడపకి ప్రచారంలో భాగంగా BRS ప్రభుత్వం సీఎం కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నార .నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగాలని అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు నాగార్జున అభ్యర్థి నోముల భగత్‌ని భారీ మెజార్టీతో గెలిపించలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి స్థానిక సర్పంచ్ జొన్నగడ్డ రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, PACS ఛైర్మన్ మందడి నాగేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కనగంటి శేఖర్, పున్న సత్యం, నర్సింగ్ నాగయ్య, పాపాకంటి గిరి, పగడోజు పద్మ, బాలబోయిన కవిత, మాజీ ఎంపీటీసీ రెమడల అలివేలు, మాజీ సర్పంచ్ ఈట నర్సింహా, నిరుడు పద్మమాకర్, రెమడాలా దుర్గ,రాజు,గ్రామ ప్రజలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్

**-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యంలి**

**-చింతపల్లి మండలంలో జోరుగా కొనసాగిన రోడ్ షో**



**చింతపల్లి నవంబర్ 20(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని కుర్మపల్లి, సాయి రెడ్డిగూడెం, కి ష్టరాయన్ పల్లి, మోదుగుల మల్లేపల్లి, పీ.కే. మల్లేపల్లి, నరసింహపురం, రాయిని గూడెం వింజమూరు వర్గాల, గడియ గౌరారం, , కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలునాయక్... ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేవలం ప్రజలను మాయమాటలతో ఓటు కోసం పాకు లాడడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కెసిఆర్ నియంతృత్వ పరిపాలన సాగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే సీఎం కేసీఆర్ కుటుంబం పరిపాలనకు ప్రజలందరూ చర్మ గీతం పాడాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువత నేటికి నోటిఫికేషన్లు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్ల అప్పులు చేసి ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది అని వాపోయారు. ఒకసారి చేతి గుర్తుకే ప్రజలందరూ ఓటు వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, చింతపల్లి సర్పంచి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జినీ యాదగిరిరావు, పార్టీ మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వహణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, వార్డు సభ్యురాలు రఫియ, మద్దెల కృష్ణ గౌడ్, కడారి జంగయ్య యాదవ్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగ మల్లేష్ యాదవ్, అల్వాల జంగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ, ఇమ్రాన్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు.. పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్



**కోదాడ నవంబర్ 20(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి పలువురు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో మాజీ కౌన్సిలర్ జమ్ముల లావణ్య ప్రసాద్,14 వ వార్డు కాంగ్రెస్ నాయకులు,లక్ష్మీపురం గ్రామానికి చెందిన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మునగ నరేష్, కోదాడ పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తెప్పని శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి,కాంగ్రెస్ కి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరాలని ఉత్సాహంతో ఉన్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన శక్తి అన్నారు.పార్టీ కన్నా ప్రాంత అభివృద్ధి ముఖ్యమని వివిధ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి వచ్చిన నాయకులు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలోని ప్రతి కార్యకర్తను సీఎం కేసీఆర్,కేటీఆర్ నాయకత్వంలో కంటికి రెప్పలా కాపాడుకుంటామని,బిఆర్ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని కులాలకు,మతాలకు అనుకూలమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ:ఉత్తమ్ పద్మావతి



**కోదాడ,నవంబర్ 20(మనం న్యూస్):** అన్ని కులాలకు మతాలకు అనుకూలమైన పార్టీ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చిలుకూరు మండలంలోని కొండాపురం, పోలేని గూడెం,చేన్నారి గూడెం,జెర్రిపోతుల గూడెం,బేతవోలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాబోతుందని అన్నారు.కోదాడలో ఎన్నడూ లేని విధంగా యువత పక్కదారి పట్టటానికి అధికార పార్టీ నాయకులే కారణమని అన్నారు.కోదాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నాకు చెయ్యి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రజలు యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని మతాలకు కులాలకు అనుకూలమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 271 బూతు నందు బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 20మనం న్యూస్:** నాగార్జున సాగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ నోముల భగత్ గెలుపు కోసం 271 బూత్ నందు డోర్ టు డోర్ ప్రచారం సందర్భంగా కేసీఆర్ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తు ఓటువేసి భగతన్న ని గెలిపించాలని సూచిస్తున్న లిరైతు బంధు జిల్లా కమిటీ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డిలి నాయకులు కర్రా జానా రెడ్డి, అరుణ్ రెడ్డి కొండేటి నాగయ్య, అనుముల బాలయ్య, పడిశల సోమయ్య, నాగయ్య,సుమలత , శంకర్, సురేశ్, జావేద్, అంజి, కొండలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి...బీరెల్లి సతీష్‌రెడ్డి



**వేములపల్లి నవంబర్ 20( మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని బీరెల్లి సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రావులపెంట గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి బి ఎల్ ఆర్ గెలుపు కోసం మాజీ సర్పంచ్ శీలం పద్మ శ్రీనివాస్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందలేదని, కేవలం ఆ పార్టీ కార్యకర్తలు మాత్రమే అందాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి దశలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ప్రస్తుతం లక్షల కోట్ల అప్పుగా మారిందన్నారు. నిరుద్యోగులకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడకపోవడంతో నిరుద్యోగుల జీవితాలు ఆగమ్య గోచరంగా తయారయ్యాయి అన్నారు. రైతులను సైతం దగా చేసిందని రుణమాఫీ చేయడంలో విఫలమైందని ఆయన దూయబట్టారు. మరో మారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే ప్రతి ఒక్కరి జీవితాలు అంధకారంలోకి వెళ్లాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రతి ఓటరు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట దొంతి రెడ్డి సుధాకర్ రెడ్డి, ఉత్తెర్ల సురేష్, వెంకన్న,మొండి కత్తి కిరణ్, సునీల్, నల్ల మేకల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ గడ్డ పైన గులాబీ జెండా ఎగర వేద్దాంలి



**మాడుగుల పల్లి నవంబర్ 19 (మనం ప్రతినిధి):** మాడుగుల పల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం తెలంగాణ ప్రభుత్వం గతంలో చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో కొత్త మేనిఫెస్టో గురించి కూడా ప్రజలకు వివరించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్రాజు సైదమ్మ సైదులు బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపల్లి రామకృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు నాగరాజు యువ నాయకులు చెరుకుపల్లి రాజు, సోములు సైదులు రాంబాబు రమేష్ నాగరాజు నాగేందర్ రామకృష్ణ గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం..!

**-కౌన్సిలర్‌గా పనికి రానోడు.. ఎమ్మెల్యేగా ఎం చేస్తడు..!**

**-బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలి..!**

**-సిపిఎంకు అన్ని వర్గాల ప్రజల మద్దతు..!**

**-సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 20 (మనం న్యూస్) :** జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం మిర్యాలగూడలో ఎన్నికలు ధన బలం, ప్రజాబలం మధ్య పోరాటం జరుగుతుందని అందులో ప్రజాబలం ఉన్న సిపిఐ(ఎం) అభ్యర్థి గెలుపు దాదాపు ఖరారు అయిందన్నారు. వార్డు కౌన్సిలర్ గా పనికిరాని వాడు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏం చేస్తాడో మీరే అర్థం చేసుకోవాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పెట్టుబడి పెడుతున్నారని, గెలిచాక పదింతలు సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను బిఆర్ఎస్ అభ్యర్థి తాను చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. డబ్బు ఉందని ఓట్లను కొనుగోలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే పై నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఆరోపించారు. సేవా ముసుగులో రాజకీయం చేస్తూ పల్నాడు రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం మద్దతుతో పట్టణంలో రవీంద్ర నగర్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ఆ వార్డును ఇప్పటివరకు చూసిన దాఖలాలు లేవని కనీస సౌకర్యాలు తీర్చ లేదన్నారు. కౌన్సిలర్ ఎన్నికల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి ఆ వార్డు ప్రజలను మోసం చేశారని ఇప్పుడు సేవా ముసుగులో ఎమ్మెల్యే కావాలని చూస్తున్నాడని విమర్శించారు. వార్డు కౌన్సిలర్ కు న్యాయం చేయలేని వారు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని కనీసం సమస్యలను ప్రస్తావించేందుకు కూడా అవకాశం దొరకదని చెప్పారు అదే తనను గెలిపించినట్లైతే ముందు సీట్లో కూర్చుంటానని ప్రతిపక్ష నాయకుడి హెూదాలో ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఆ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు భవిష్యత్తులో పార్టీలు మారమని గ్యారెంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. అదే తనను గెలిపిస్తే పార్టీలు మారకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండగా పనిచేస్తానని నియోజవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా వ్యవహరిస్తానని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల నుండి రంగన్నకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రంగన్నకు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు అందరివాడిగా, అందరికీ అన్నగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసే రంగాలను గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆ పార్టీలను ఓడించి బుద్ధి చెప్తారని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు రంగన్నకు అన్ని వర్గాల ప్రజలు మరింత మద్దతు నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి పరశురాములు, పగిడోజు రామ్మూర్తి, దేశి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనసాంద్రమైన నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభ

**-ఇందిరమ్మ రాజ్యం కాదు,దిక్కుమాలిన రాజ్యం**

**-3 గంటల కరెంట్ కావాలా, 24 గంటల కరెంట్ కావాలా**

**-కాంగ్రెస్ గెలిస్తే, ధరణి ఉండదు**

**-నకిరేకల్ ఆశీర్వాద సభాలో సిఎం కేసిఆర్**





**నకిరేకల్, నవంబర్ 20,(మనం న్యూస్):**నకిరేకల్ బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.సోమవారం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు నకిరేకల్ బిఆర్ఎస్ ప్రచార సభకు జనం నీరాజనం పట్టారు.వేలాదిగా వచ్చిన గులాబీ శ్రేణులతో ప్రజా ఆశీర్వాద సభ కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో ప్రజలు ఆకలి బతుకులు, మతకల్లోలలు, ఎన్కౌంటర్లే అని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులు తప్పితే ఏమీ లేవు కాబట్టే, ఎన్టీ రామారావు రెండు కిలోల బియ్యం ఎందుకు పెట్టే వాళ్ళని ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లా వొట్టి కోట అల్వార్ స్వామి పుట్టిన జిల్లా అని ,ఎలక్షన్లు వస్తాయి,పోతాయి..మనం మాత్రం ఆగం కావొద్దు ఓటు వేసేటప్పుడు ఆలోచించి జాగ్రత్తగా వేయాలి అని అన్నారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ జరగాలని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి, ఇంటికి చర్చ జరగాలని అన్నారు.తెలంగాణ వచ్చిన నాడు ఎడారిగా ఉన్న తెలంగాణను దశల వారీగా మనం అభివృద్ధి చేసుకుంటూ వచ్చాము అని స్పష్టం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి కాలువలు మరియు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు 70% పూర్తయ్యాయి అని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ దళారి రాజ్యం వస్తుందని పటేల్,పట్వారి వ్యవస్థలు తీసుకొస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు గంటలకు కరెంటు ఇస్తామని చెబుతున్నారు. మూడు గంటల కరెంటు యిస్తే పొలాలు ఎట్లా పారుతాయే మీరే ఆలోచించాలని అన్నారు.మీకు మూడు గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలో, 24 గంటల కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలో మీరే నిర్ణయించు కోండి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే రైతుబంధు తీసేస్తామని చెపుతున్నారు. మీకు రైతుబంధు,రైతు బీమా ఇచ్చే ప్రభుత్వం కావాలో, రైతుబంధు ఇవ్వని ప్రభుత్వం కావాలో మీరే నిర్ణయించుకోండి అని పేర్కొన్నారు.ధరణి తీసివేసి, కాంగ్రెస్ వాళ్ళు భూమాతను తెస్తా అంటున్నారు, అది భూ మాతానా,భూ మేతానా? కమ్యూనిస్టులు బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి అని కోరారు.చిరుమర్తి లింగయ్యను ఆశీర్వదించి,భారి మెజారిటీతో గెలిపించండి, నకిరేకల్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాను అని స్పష్టం చేశారు.

## బూత్ 267లో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి ప్రచారం

**త్రిపురారం నవంబర్ 20మనం న్యూస్:** కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బైరం కృష్ణ చింతకాయల యాదయ్య, ఆవిరిండ్ల సైదులు, బాతుకు నాగయ్య, రఫీ, సయ్యద్, వెంకటేశ్వర్లు, మహేష్, శోభన్ బాబు, గణేష్, దస్తగిరి, సైదులు,ఎస్కే రఫీ గోవర్ధన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**చింతపల్లి నవంబర్ 20 (వనం న్యూస్):** చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన వెంట కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ , అండేకార్ అశోక్,మాజీ ఎంపిటిసి సోమప్ప, నాదిరి శ్రీశైలం,కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కొండ పెద్దిరాజు,మల్లాచారి,శివరాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి భాస్కర్‌రావును గెలిపించాలి



**మాడుగులపల్లి నవంబర్ 19 (మనం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మిర్యాలగూడనియోజక అభివృద్ధి అధిక నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశారని భాస్కర్ రావు హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు .మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గెలుపు కోసం మైనార్టీలతో కలిసి అదివారం ఇంటింటి ప్రచారంనిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీ రంగు జెండా అండగాఉంటుందని అందరూ ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుకు ముఖ్యమంత్రిగా కేసీఅర్ కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం ,షేక్ ఇమామ్ అలీ, షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంభీ,ఖాదర్ భీ,జాన్ భీ,ఉస్సేన్ భీ,ఆబ్జాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ధవ దేహానికి నివాళులర్పించి పూలమాల వేసిన మర్ల చంద్రారెడ్డి



**త్రిపురారంనవంబర్ 20మనం న్యూస్:** బెజ్జికల్ గ్రామనికి చెందిన లికోట వీరయ్యలి ఈరోజు ఉదయం అనారోగ్యంతో అకాల మరణం చెందినారు. విషయం తెలుసుకున్న లినిడమానూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలి వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పిస్తు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బాబుసాయిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్, మాజీ సర్పంచ్ ఇండ్ల నాగరాజు, బండారి ప్రసాద్, రామిరెడ్డి మాజీ సర్పంచ్ కోట ఎల్లేశా 8 వార్డ్ నెంబర్ పేరుపంగా రాజు, నరేందర్, పళ్ళ రమేష్, రాజశేఖర్,చంటి,విజయ్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు



**హాలియనవంబర్ 20మనం న్యూస్:** పెద్దవురా మండలం, పరివేదల గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరికలు నాగార్జున సాగర్ నియోజకవర్గం లో లిబీఆర్ఎస్ పాలనలో నోముల భగత్ కుమార్ గారులి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్రనాయక్‌లి గార్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాధనంగా ఆహ్వానించారు. మీకు ఎల్లప్పుడు 24 గంటలు అందుబాటులో ఉండి..మీకు ఏ సమస్య వచ్చిన తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బషీర్, మైనార్టీ నాయకులు అబ్బాస్, యూత్ అధ్యక్షులు మెండే సైదులు,నడ్డి సత్యం, తదితరులు పాల్గొన్నారు..

## 269వ బూత్‌లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**త్రిపురారం నవంబర్ 20మనం న్యూస్:** త్రిపురారం గ్రామంలో 269 వ బూత్ లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి బి రవి 269 వ బూత్ లో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే 6 గ్యారెంటీలను , రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ ,నిరుద్యోగ యువతకు 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ,ఆడబిడ్డలకు 500 రూ,,ఎకే గ్యాస్ సిలిండర్ ,చేయూత పథకం ద్వారా 4000 రూ పెన్షన్ ,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెలా 2500 రూ మరియు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ,గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,ఇందిరమ్మ ఇండ్లు%�డ%ఇల్లు లేని వారికి 5 లక్షల రూ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని అలాగే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వలసాని సైదులు ,పల్లెబోయిన రామలింగం ,వలసాని శంకర్ ,నాగార్జున్ రెడ్డి , నరసింహ , సురభి ,రాము ,పవన్,పవన్ ,నాగరాజు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు నవంబర్ 20(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజున నాయకులు కార్యకర్తల తో కలిసి ప్రతి ఊరు తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యకర్తలు డప్పు సప్పులతో మహిళలు కోలాటాలు ఆడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్ణాటీ స్వామి, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పురుకుప్పల హనుమంతు, వార్డ్ మెంబర్లు రెడ్డి మల్ల రామ్ శంకర్, ఉడుత శ్రీశైలం, సంపంగి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## దిక్కుతోచలేని స్థితిలో ఉన్న కుటుంబానికి ఆసరాగా దీవెన ఫౌండేషన్



**మనం న్యూస్ నాంపల్లి:** నలగొండ టౌన్ పానగల్ గ్రామానికి చెందిన గాదరి అజయ్ దసరా పండుగ రోజున కారు ఢీ కొనడంతో అతని కాలు అక్కడికక్కడే విరిగింది హాస్పటల్ తరలించడంతో కాలు తీసేయడం జరిగింది దిక్కుతోచని స్థితిలో గాదరి అజయ్ ఉండడంతో తన కుటుంబం రోడ్డుపై పడింది ఈ విషయం తెలుసుకున్న నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య స్పందించడంతో ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోవాలని కోరారు దీవెన ఫౌండేషన్ చేసిన సహాయానికి ఆ కుటుంబం చాలా సంతోషించారు.

# అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యం...

**-రైతులకు భరోసా కల్పిస్తున్న బిజెపి ఎన్నికల మేనిఫెస్టో...**

**-జిఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా మండలానికి రెండు ఉచిత బస్సులు...**

**-ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి**



**భువనగిరి, నవంబర్ 20 (మనం న్యూస్):** బిజెపి ప్రచారంలో భాగంగా సోమవారం భువనగిరి మండలంలోని తుక్కాపురం, గౌస్ నగర్, వీరవెళ్ళి, ముస్త్యాలపల్లి, చీమలకొండూరు, చందుపట్ల, పెంచికల్పాడు, రామచంద్రాపురం, కేసరం, బాలంపల్లి, కూనూర్ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించ వలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో రైతులకు భరోసా కల్పిస్తూ వరిధాన్యానికి క్వింటాల్ కి 3100 రూపాయలను కేటాయించారనీ, పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మహిళలకు ఒక శాతానికి వడ్డీ రుణాలు, బిసి ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిందని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ, అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు మరియు ఇళ్లను కట్టిస్తామని చెప్పారు.5 ఏళ్లలో లక్ష కోట్లలో బిసి అభివృద్ధి పథకం, మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు, ఆడబిడ్డ భరోసా కింద 21ఏళ్ల వచ్చే సరికి 2 లక్షల రూపాయల పథకాలతో పాటు మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు, ఉజ్వల లబ్ది దారులకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు, రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పై విచారణకు కమిషన్ ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ, ధరణి స్థానంలో మీ భూమి యాప్, ఇంకా ఎన్నో మంచి పథకాలు ఉన్నాయని అన్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, మూసి నది ప్రక్షాళన చేపిస్తానని, రుద్రెళ్ళి, సంగెం, ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తానని, వలిగొండ మండలాన్ని హెచ్ఎండిఎ పరిధిలోకి తీసుకువచ్చి వలిగొండను అభివృద్ధి చేస్తానని, గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోనీ ప్రతి మండలానికి రెండు బస్సులను ఉచితంగా అందించి రవాణా సౌకర్యాన్ని మెరుగు పరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పై మోడీ కమిటీ ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చేస్తానని, బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి బిసి ముఖ్యమంత్రి చేస్తామని తెలిపారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి జె పి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, క్యాసని శ్రీనివాస్, నందు చారి, మిరియాల స్వామి, పాండు, రవీందర్ రెడ్డి, అశోక్, రాజు గౌడ్, మధుసూదన్ రెడ్డి, పాండు, సతీష్, శ్రీకాంత్ మరియు ఆయా గ్రామాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్...

**-రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన భువనగిరి ఎంపీపీ మరికొందరు...**



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 20 (మనం న్యూస్):** భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు గూడూర్ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, బీబీనగర్ మాజీ ఎంపీపీ ఇస్సరపు అక్షయ గౌడ్ కూడా రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా భువనగిరితో పాటు వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్ మండలాల్లో వివిధ పార్టీల నుండి రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతుండడంతో పార్టీ క్యాడర్లో జోష్ మరింత పెరిగింది. అనిల్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు అనేకమంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు పెరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, చీమల కొండూరు సర్పంచ్ జీలుగు నరేష్, పవన్, వాడాయిగూడెం మాజీ సర్పంచ్ రాసాల నరసింహ యాదవ్, ఫకీర్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి భగత్‌కు ఓటు వేయండి..



**నాగార్జునసాగర్ నవంబర్ 20 మనం న్యూస్:** నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో మళ్లీ గెలిచేది నోముల భగతే నని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది కేసీఆర్ అని నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె నోముల భగత్ గెలుపు కోసం ఇంటింటి కి తిరిగి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ నెల 30న జరిగే ఎన్నికలలో భగత్ గెలుపును ఎవరు ఆపలేరని సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ నోముల భగవత్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని అన్నారు. గతంలో జానారెడ్డి నాలుగు దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి నాగార్జునసాగర్ ను ఏనాడు పట్టించుకోలేదని అలాంటిది కేవలం నాలుగు సంవత్సరాలలోనే ఎమ్మెల్యేగా ఉన్న నోముల భగత్ 40 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించారని అన్నారు. ఇలా గడప గడపకు వెళ్లి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి,చైర్ పర్సన్ ముఖ్య సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి,బి ఆర్ ఎస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడును అభివృద్ధి చేస్తున్న కూసుకుంట్లను గెలిపించాలి



**మనం న్యూస్ నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మునుగోడు నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అన్నారు . మంగళవారం నాంపల్లి మండల నికి చెందిన చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి సంజీవ ఆధ్వర్యంలో 200 మంది పలు గ్రామాల కార్యకర్తలు అమే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఆమె పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వదించి పంపిన మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నిత్య ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కు ప్రజలందరూ అండగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించి కానుకగా అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏటిదొడ్ల ప్రభాకర్ రెడ్డి, నాంపల్లి సంజీవ ఏదుళ్ళ పృథ్వీరాజ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌరు కిరణ్, కోరే కిషన్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపిలోకి కొనసాగుతున్న వలసలు జోరు



**మనం న్యూస్ నాంపల్లి** బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహ ర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవా రం నాంపల్లి మండలం మహమ్మదా పురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ముక్కముల ధనమ్మ- సైదులు, గణమోని సత్తయ్య బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి నీ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపి ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు, జాగ కల్పిస్తా మని, కొత్త రేషన్ కార్డులు,పింఛన్లు మంజూరు చేస్తామనీ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేది ఒక బీజేపీ నేనాని అన్నారు.

# భాస్కరరావును గెలిపిస్తే మిర్యాలగూడను జిల్లా చేస్తం..!

- 2014కు ముందు మిర్యాలగూడ ఎట్ల ఉండే ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్ గా ఉంది..!
- రేవంత్ కు, వెంకట్ రెడ్డికి కరెంటు కనబడ్డలేదు..!
- 11 సార్లు అధికారం ఇస్తే అభివృద్ధి చేయలేని సన్నాసులు..!
- ధరణి రద్దు చేస్తమని, కరెంటు మూడు గంటలే చాలనే ఎదవల చేతుల్లో రాష్ట్రాన్ని పెడదామా..!
- ధాన్యం ఉత్పత్తిలో నల్గొండ టాప్..!
- కాంగ్రెస్‌ను బొంద పెట్టి, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి..!



## – బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మిర్యాలగూడ నవంబర్ 20 (మనం న్యూస్) :** రాష్ట్రంలో జిల్లాలను ఎప్పుడు చేసిన మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన భాస్కరరావు గెలిపిస్తే మిర్యాలగూడ ను జిల్లాగా మారుస్తామని, 2014 కు ముందు, పదేళ్ల అనంతరం అభివృద్ధి ఏ విధంగా ఉందనేది స్థానిక ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే మళ్లీ మత కలహాలు, కర్ఫ్యూ, కరెంట్ లేని చీకటి రోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్ వాళ్లు వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ మాత్రమే చాలు, ధరణి రద్దు చేసి పట్వారీ వ్యవస్థను తెస్తం, రైతు బంధు దుబారా అంటున్నారు ఇలాంటి వెదవల చేతుల్లో రాష్ట్రాన్ని పెడదామ అని ప్రశ్నించారు. 11 సార్లు అధికారం ఇస్తే ఏం చేసింన్రు. ఇప్పుడు మళ్లీ మరోసారి ఛాన్స్ ఇవ్వాలని అడుగుతుంన్రన్నారు. సీఎం కేసీఆర్ మూడో పర్యాయం అధికారంలోకి వచ్చాక తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ ఐదు లక్షల కేసీఆర్ భీమా, వయోజనులైన మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 3వేల రూపాయల భృతి, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కౌలు రైతులకు రైతు బీమా అందజేయనున్నామ న్నారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. రైతు బాగుంటేనే వ్యాపారం, పరిశ్రమలు, ఇతర అభివృద్ధి సాధ్యమన్నారు. అందుకే రైతు బంధు, 24 గంటల ఫ్రీ కరెంట్ ఇస్తున్నట్లు చెప్పారు. వరి ధాన్యం ఉత్పత్తిలో నల్గొండ జిల్లా టాప్‌లో ఉందన్నారు. తెలంగాణలో కరెంటు సక్రమంగా ఉండదంటూ రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డిలు ప్రగల్బాలు పలుకుతున్నారని వారికి దమ్ముంటే మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏ సబ్ స్టేషన్ కైనా వెళ్లి తీగలు పట్టుకోవాలని, ఈ రకంగా నైన పీడ వదులుతుందన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ ను బొందపెట్టి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. 30 వేల కోట్లతో దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణం సహా మిర్యాలగూడ అభివృద్ధి కొనసాగింపుకు భాస్కరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

**కేటీఆర్‌కు ఘనస్వాగతం..!**

మిర్యాలగూడ హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్ చౌక్ వరకు సాగిన కేటీఆర్ రోడ్ షోలో వేలాదిమంది గులాబీ శ్రేణులు వచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, యువనేత నల్లమోతు సిద్ధార్థ, చైతన్య, కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, సాధినేని స్రవంతి శ్రీనివాసరావు, దినేష్ పాల్గొన్నారు.

## రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఉద్యమకారులకు 250చ.గ.ఇంటి స్థలం ఇస్తుంది: జయవీర్ కుందూరు



**త్రిపురారం నవంబర్ 20మనం న్యూస్:** త్రిపురారం మండలం లో బొర్రాయిపాలెం, అప్పలమ్మ గూడెం, లోక్య తండా, బుడ్డి తండా, అల్వాలపాడు, చెన్నై పాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ నియోజకవర్గం లికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరులి కి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లను 100రోజులలో అమలు చేస్తుంది అని, అందులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల 2500/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ 500/- రూపాయలకు అందిస్తుంది. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు బస్ ప్రయాణం పూర్తిగా ఉచితం అని, అలాగే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని తెలియజేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి 5లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటి స్థలం ఇస్తుంది అని తెలియజేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ రోడ్ షోలో ప్లే కార్డులు ప్రదర్శించిన కాంగ్రెస్ యువజన నేతలు...

**– అదుపులోకి తీసుకొని వదిలివేసిన పోలీసులు...**



**వలిగొండ, నవంబర్ 20 (మనం న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో సోమవారం భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ రోడ్ షో లో పాల్గొన్న మంత్రి కేటీఆర్ మాట్లాడుతుండగా యువజన కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కేజీ టు పీజీ విద్య, ఇంటికో ఉద్యోగం ,నిరుద్యోగ భృతి వంటి వాటితో ప్లే కార్డులను ప్రదర్శించారు. కాగా ప్లే కార్డులను ప్రదర్శించిన యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకోగా యువజన కాంగ్రెస్ నాయకులు రోడ్ షో అనంతరం ఆందోళన చేపటగా పోలీసులు వారికి సర్దిచెప్పి వదిలి వేయడం జరిగింది. ఈ ఆందోళనలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఎలిమినేట్ సురేష్, బర్రె నరేష్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వరుణ్, మండల అధ్యక్షుడు బత్తిని నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు



**వలిగొండ, నవంబర్ 20 (మనం న్యూస్):** వలిగొండ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి సోమవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అందరూ ఐక్యమత్యంగా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన ఎమ్మె లింగస్వామి మాట్లాడుతూ అనిల్ కుమార్ రెడ్డి తమ సొంత గ్రామం అయినందున ఈసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు.

## అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం



**వలిగొండ, నవంబర్ 20 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారగోని నరసింహ ఎక్కలదేవి శ్రీనివాస్ దండ మల్లికార్జున్ వెంకటేశం పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం



**భువనగిరి, నవంబర్ 20 (మనం న్యూస్):** ఈనెల 23, 24, 25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండవ విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజక వర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజక వర్గం సంబంధించి రాయగిరి లోని విద్యాజ్యోతి హైస్కూలులో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజక వర్గం సంబంధించి 1239 మందికి, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 1512 మంది పోలింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణా కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## బీజేపీ డోర్ టు డోర్ ప్రచారం



**హుజూర్ నగర్,నవంబర్20, మనంన్యూస్:** హుజూర్నగర్ పట్టణంలో 225 బూతులు గడప గడప ప్రచారంలో భాగంగా పట్టణ అధ్యక్షులు ఇంటి రవి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగినది మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షురాలు దేవరకొండ శశికళ, ముఖ్య అతిథులుగా టౌన్ ఇన్చార్జ్ చెక్కు రోశయ్య గారు, శక్తి కేంద్ర ఇంచార్జ్ దేవరకొండ రామరాజు, యుగేందర్ ,లలితమ్మ, లక్ష్మి ,సుజాత, రాజ్యం, సలీమా ,తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్



**భువనగిరి, నవంబర్ 20 (మనం న్యూస్):** జిల్లాకు అదనంగా కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగింది. సోమవారం నాడు కలెక్టరేటు లోని ఇవిఎం యంత్రాల గోదాములో ప్రస్తుతం ఉన్న 442 బ్యాలెట్ యూనిట్లకు అదనంగా వచ్చిన మరో 400 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 842 బ్యాలెట్ యూనిట్లకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీటిని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు అలాట్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి నర్ల నర్సింగ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్‌లో గనుల భద్రతా వారోత్సవాలు

**పాలకీడు,నవంబర్20,మనంన్యూస్:** 38వ గనుల భద్రతా వారోత్సవాల సందర్భంగా, సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం లోని భవానీపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో గనుల భద్రతా వారోత్సవాలను సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యస్.శ్రీనివాస రాజు ( సోమవారం) నాడు జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20 వ తేది నుండి 25 వ తేది వరకు భద్రతా వారోత్సవ ఉత్సవాలను నివహిస్తామని తెలియచేస్తూ గనులలో పనిచేసే వారందరూ భద్రతా పరికరాలను తప్పనిసరిగా ధరించి, భద్రత తో కూడిన పని విధానాన్ని అవలంబిస్తే, ప్రమాదాలు జరిగే ఆస్కారమే ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీ కళ్యాణ చక్రవర్తి గారు భద్రతా పరంగా జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్స్ సంస్థ చీఫ్ జనరల్ మేనజర్(పి%డ%ఏ) శ్రీ యస్.నాగ మల్లేశ్వర రావ్, జి.యం లు మస్తాన్, .శ్రీనివాస్, బి.జగన్ మోహన్ గారు, డి.జి.యం. కేవీవ్వి. నర్సిమ్హారావ్ , ఏజీఎంలు శ్రీ పశ్య నరసింహా రెడ్డి , సరే , ప్రవీణ్ కుమార్ , చీఫ్ మేనేజర్లు శ్రీ తిరుపతి రావ్ , .రమేష్ , స్టోర్స్ హెడ్ శ్రీ వెంకటేశ్వర్లు , సేఫ్టీ ఆఫీసర్ శ్రీ వేణు మరియు గని సిబ్బంది పాల్గొన్నారు.

## చండూరులో పలువురు బిజెపిలో చేరిక

**చండూరు నవంబర్ 20 ( మనం న్యూస్)** చండూరు పట్టణంలోని 9వ వార్డుకు చెందిన పలువురు సోమవారం చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి తనపై విశ్వాసంతో పలువురు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో చెరుపల్లి కృష్ణ, చిట్టిప్రోలు నరసింహ, చిట్టిప్రోలు రాములు , గానుగు శ్రీరాములు, చెరుపల్లి నరేష్ ,చిలుకూరి సత్యనారాయణ, వర్కాల నరేందర్, ఆనందపు వీరయ్య, చెరుపల్లి రాజు, చెరుపల్లి వెంకటేశం ఉన్నారు. వీరికి కండువాలు కప్పి చలమల కృష్ణారెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు కాసాల జనార్దన్ రెడ్డి, తడకమళ్ళ శ్రీధర్ , తిరందాసు శ్రీను, ఆంజనేయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌జి కళాశాలలో ప్రచారం నిర్వహించిన గోలి సైదులు

**నల్గొండ - నవంబర్ 20( మనం న్యూస్ ):** నల్లగొండ స్థానిక ఎన్జీ కళాశాల ఆవరణంలో సాయంత్రం వాకర్స్ ని కలుస్తూ నల్గొండ నియోజకవర్గం శాసనసభ్యులుగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నందుకుగాను నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి బహుజనుల అభివృద్ధి కోసం పాటుపడతానని చెబుతూ స్వతంత్ర అభ్యర్థి గోలి సైదులు గారు కలవడం జరిగినది, ఓటరు మహాశయులారా నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధికి, దళిత గిరిజన బహుజనుల గొంతుకను చట్ట సభల్లో వినిపిచేందుకు సామజిక సేవ కార్యకర్త గా గత కొన్ని సం ఎఎ లు గా పని చేస్తున్న తెలంగాణ బిడ్డ గోలి సైదులు గారి గ్యాస్ స్టవ్ గుర్తుకు మనఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాము.

## గడపగడపకు ఎన్నికల ప్రచారంలో సిపిఐ



**యాదగిరిగుట్ట, నవంబర్ 20 (మనం న్యూస్)** బీర్ల ఐలయ్యకు ఒక్క అవకాశం ఇస్తే యాదగిరిగుట్టను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐతో కలిసి గుండ్ల పల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకుంట్ల శేఖర్ గౌడ్, ఆరె రామ చందర్ గౌడ్, గుండు జ్యోతి సిపిఐ నాయకులు బండి జంగమ్మ మాట్లాడుతూ బీర్ల ఐలయ్య తన సొంత డబ్బులతో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను చేశారని ఆలేరు నియోజకవర్గంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఏ అవసరం వచ్చిన నేనున్నా అంటూ ముందుకు వచ్చి తోచినంత సహాయం చేస్తూ ప్రజల మనసును గెలుచుకున్నారని ఎమ్మెల్యే అయితే మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా బీర్ల ఐలయ్య పట్ల ప్రజల్లో విశ్వాసం కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరువ అయ్యాయని, ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోల మైసయ్య గౌడ్, దూశెట్టి హరిశంకర్ గౌడ్, సిపిఐ నాయకులు పేర బోయిన మహేందర్, రాజు,పెళ్లి మెల్లి సత్యం గౌడ్, సూదగాని సంతోష్ గౌడ్, సూదగాని పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి మల్లు లక్ష్మి ప్రచార పర్యటనను జయప్రదం చేయండి



**పాలకీడు, నవంబర్20, మనంన్యూస్:** పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పారేపల్లి శేఖర్ రావు పాల్గొని మాట్లాడారు.. పాలకీడు మండలంలో ఈనెల 22వ తేదీన బుధవారం సిపిఎం పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మి ప్రచార కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు గుడుగుంట్ల పాలెం ఎంవి సింగారం ఎల్లాపురం పాలకవీడు సజ్జాపురం బెట్ట తండా పాడియా తండా హనుమయ్య గూడెం నాగిరెడ్డి గూడెం బొత్తలపాలెం అలింగాపురం గ్రామాల్లో ప్రచారం చేయనున్నారని వారు తెలిపారు.. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు కే నగేష్ మండల కమిటీ నాయకులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ ఎర్రబ్ల మల్లారెడ్డి తోరికొండ వెంకటేశ్వర్లు వడ్డే సైదయ్య ముషం నరసింహ మాతంగి ఏసురత్నం సిఐటియు నాయకులు నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు..

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**భువనగిరి, నవంబర్ 20 (మనం న్యూస్):** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వికలాంగుల అధ్యక్షుడు ముత్తినేని వీరయ్య మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 9 నుంచి వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. బస్సులో వికలాంగులందరికీ ఉచిత ప్రయాణం కల్పించడం, ప్రభుత్వం రాగానే ఒకటో తారీఖు నాడు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. వికలాంగులు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జిల్లా వికలాంగుల అధ్యక్షులు జనగాం ఉపేందర్, భువనగిరి నియోజకవర్గం వికలాంగుల కోఆర్డినేటర్ కోడదల నరేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి వికలాంగుల హక్కులపై పోరాటం చేస్తే వారిపై ప్రభుత్వం కేసులు పెట్టి వేధించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకంతో వికలాంగులకు పూర్తి న్యాయం చేస్తుందని, ప్రతి పింఛన్ దారునికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, రాష్ట్ర సేవాదళ్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ చీఫ్ ఆర్గనైజర్ సామల రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ వాజిద్, వికలాంగుల భువనగిరి టౌన్ అధ్యక్షులు వల్లాల శేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎరుపుల సత్యనారాయణ, వర్రీ నరసింహ మరియు జిల్లా వికలాంగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

**చండూరు- నవంబర్ 20 ( మనం న్యూస్ ):** ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ,కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయటానికి కృషిచేస్తానని మునుగోడు అసంబ్లీ బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణా రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బొడంగి పర్తి,శిర్ధపల్లి, ఉడతలపల్లి,పడమటి తాళ్ల,తస్కానిగూడెం గ్రామాలల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గం వెనుక బాటుకు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పాలకులే కారణం అన్నారు. గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు కూడా లేవని నన్ను గెలిపిస్తే రోడ్ల నిర్మాణానికి కృషిచేస్తా అన్నారు. కులవృత్తులను ప్రోత్సహిస్తునే ,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం మునుగోడు పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా,నాయకులు కాసాల. జనార్ధన్ రెడ్డి, వరికుప్పల గిరి,కట్కూరి రామలింగయ్య,బరిగల లింగస్వామి,ఆవుల అశోక్, మనోహర్ ,వంగూరి యాదయ్య,పాలకూరి నాగరాజు, తదితరలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సిసలైన ప్రజా నాయకుడు



**నల్గొండ నవంబర్ 20( మనం న్యూస్)** కనగల్లు లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రచార సభలో లోక్ సభ కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్, పార్టీ పరిశీలకులు కోడుకున్నిల్ సురేష్ పాల్గొని ప్రసంగించారు. సోనియా గాంధీ ఆదేశాలతో ఇక్కడికి వచ్చ కోమటిరెడ్డి గారంటే సోనియమ్మ కు ఎంతో గౌరవం.కోమటిరెడ్డి నాకు పార్లమెంట్ లో మంచి మిత్రుడు..ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తాడు.ఎన్నో ప్రజా సమస్యలు పార్లమెంట్ లో లేవనెత్తి పరిష్కారం చూపాడు.కోమటిరెడ్డి సిసలైన ప్రజా నాయకుడు. డైనమిక్ లీడర్. తెలంగాణ కోసం కోమటిరెడ్డి తన మంత్రి పదవినే వదులుకున్నారు.మీ ఇబ్బందులు చూసి సోనియా గాంధీ తెలంగాణఇచ్చారు.ఎంతో నమ్మకం తో మీరు టీ ఆర్ ఎస్ కు అధికారం ఇస్తే కేసీఆర్ కుటుంబం తెలంగాణ ను లూటీ చేసింది.ఇప్పుడు సమర్థంగా అమలు చేస్తున్నాం.తెలంగాణ ప్రజల బాగు కోసం కోసం సోనియమ్మ 6 గ్యారెంటీలు ప్రకటించారు.మన ప్రభుత్వం వచ్చాక ఒక్క వారం లో అమలు చేస్తాం. కోమటిరెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి. ఒక ఉన్నతమైన పదవితో మీకు మరింత సేవ చేస్తాడు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బాబురావు, గోన రవిరావు పాల్గొన్నారు.

## పడాల శ్రీనివాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - నరేందర్



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 20 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలేరు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం రాయిపల్లి గ్రామం నుండి ప్రారంభించడం జరుగుతుందని, మండలంలోని ప్రజలు, భాజపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే కొరటికల్ గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ ను మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, బిక్షపతి, రవీందర్, ఉప్పలయ్య, రామలింగయ్య, ఉదయ్, శివలింగం, సోమేష్, విజయ్, బాలనర్సింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో వసతుల పరిశీల



**ఆత్మకూర్ (ఎం), నవంబర్ 20 (మనం న్యూస్):** మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన పల్లెర్ల, తుక్కపురం, టి రాపాక, పారుపల్లి, పల్లెపహాడ్, కొరటికల్, మరియు ఆత్మకూరు గ్రామాల పోలింగ్ కేంద్రాలలో కరెంట్, రాంపులు, మంచినీటి వసతి మరుగుదొడ్డి వసతులు, గురించి పరిశీలన చేశారు. వారి, వారి పోలింగ్ కేంద్రాలలో ఎంతమంది ఓటర్లు, స్త్రీ, పురుష ఓటర్ల వివరములు, ఓటర్ల స్లిప్పులు పంపిణీ అందరూ బి ఎల్ ఓ లను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన చేసిన జనరల్ అబ్ జర్వర్ సీఎన్ మహేశ్వరన్ సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఎంపీడీఓ ఎండి నిరంజన్, ఆర్ చిప్పలపల్లి యాదగిరి, విజయసింహారెడ్డి, ఆయా గ్రామాల కార్యాదర్శులు బి ఎల్ వోలు లు నరేష్, హసీనా బేగం, శ్రీనివాసు, లక్ష్మీ, కవిత, మాధవి, హేమలత శ్రీనివాసు, విజయ, మంజుల, నరేందర్ రెడ్డి, లక్ష్మీకళ, రాజు, వాని, ధనలక్ష్మి, సరితా, గోవర్ధన్ రేడ్డి, సాయిలు జనరంజన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోట
రైత
పరిశ